జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
శుక్రవారం 31 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## ప్రయాగ్ రాజ్ లో అర్వింద్, ధన్ పాల్ ఫ్లెక్సీలకు జలాభిషేకం



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సత్యనారాయణ గుప్త ఫ్లెక్సీలకు 27వ డివిజన్ బీజేవైఎం నాయకులు సుంకరి రాజశేఖర్ ఆధ్వర్యం

# అన్ని రంగాల్లో కాంగ్రెస్..
# ప్రభుత్వం విఫలమైంది

### సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలతో కాలం వెళ్లదీస్తున్నారు
### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గురువారం నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయని,కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల తెలంగాణ వందేళ్లు వెనక్కివెళ్లి పరిస్థితి తలెత్తిందని అన్నారు.అబద్ధం అద్దం ముందు నలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ



## అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

అటకెక్కిన ఆరు గ్యారెంటీలు.... భరోసా లేని రైతు భరోసా

నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల




## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

ధర్పల్లి( ప్రజా జ్యోతి) జనవరి 3
మండలంలోని రామడుగు గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ కుమార్తె వివాహం గురువారం రోజు జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత తో పాటు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పలువురు పార్టీ నాయకులు ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు



# నోటు పుస్తకాలు పంపిణి చేసిన బాపూజీ వచనలయ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనలయ అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్ గడ్డం భక్తవత్సలం గారి జన్మదినన్ని పురస్కరించుకొని దుబ్బా ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు, పెన్నులు పంపిన చేశారు ఈ సందర్బంగా భక్తవత్సలం గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా జన్మదినం సందర్బంగా సేవ కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉంది అన్నారు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నా మిత్రులు, శ్రేయభిలాషుల తో కలసి , పేద పిల్లల కు నోటు బుక్స్ పంపిణి చేశాము అన్నారు హంగు అర్బటాలు కాకుండ పేద విద్యార్థుల కోసం సేవ కార్యక్రమలు చేయడం ఆత్మ సంతృప్తి ఇస్తుంది అన్నారు నా రాజకీయ జీవితం లో పేదలకు సేవ చేయాలనేదే నా మొదటి ప్రాధాన్యత అన్నారు భవిష్యత్తు ఎటువంటి సహకారం అవసరం ఉన్న చేయడానికి సిదంగా ఉన్నాను పిల్లలకు హామీ ఇచ్చారు ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల తో కలసి శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమం లో బాపూజీ వచనలయ సభ్యులు %ు%. శంకర్ అప్ప, కోవూరి జగన్, దిలీప్ పవర్, తదితరులు పాల్గొన్నారు



# జిజిహెచ్ ను వేయి పడకలకు పెంచి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని వేయి పడకలకు పెంచి కార్మికుల స మస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూసుఫ్ అన్నారు. గురువారం జిజిహెచ్ ఏడవ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) జనరల్ బాడీ సమావేశం పి. సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూసుఫ్, జిజిహెచ్ సూపరిండెంట్ శ్రీనివాస్, జిఎంసి వైస్ ప్రిన్సిపల్ జలగం తిరుపతిరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కలిసి పనిచేసి ఆసుపత్రికి మంచి గుర్తింపు తేవాలని అధికారులు కోరారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజురోజు పెరుగుతున్న ఓపి, ఐపిలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని జిజిహెచ్ ను వెయ్యి పడకలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, వెయ్యి పడకలకు పెంచే విధంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సూపరిండెంట్ పేద ప్రజల తరఫున ప్రభుత్వానికి విన్నవించాలని యూసుఫ్ కోరారు. వీటితోపాటు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని లేనిచో ఉద్యమాలు నిర్వహించక తప్పదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన మినిమం వెజ్ బోర్డులో నూతనంగా ఎన్నికైన యూసఫ్ ని కార్మికులు శాలువాలతో సన్మానించడం జరిగింది ఈ సమావేశంను ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య ప్రసంగించారు ఈ సమావేశంలో యూనియన్ నాయకులు హైమది, భాగ్యలక్ష్మి, స్వరూప, కవిత, వెంకట్, వెంకటేష్ , రాధాకుమార్, రాజు. కార్మికులు పాల్గొన్నారు.

# పీడీఎస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయండి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల ఎదుట వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా పి.డి.ఎస్.యు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్ లు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య రంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 7500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో లక్షలాదిమంది పేద విద్యార్థులు ఆర్థికపరమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, యుజిసి అధికారులు రాష్ట్రాలలోని ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించకుండా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదన భర్తీ చేయాలని, పీహెచ్డీ అడ్మిషన్ పొందిన పరిశోధక విద్యార్థులందరికీ ఫెలోషిప్ ఇవ్వాలని, హాస్టల్స్ లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందని తెలిపారు. పి.డి.ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ ప్రారంభిస్తారని, మతోన్మాద ఫాసిజం – విద్యార్థులపై దాని ప్రభావం" అనే అంశాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో



**రెంజల్, జనవరి,30(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం రోజున స్థానిక ఎంపీడీవో వెంకటేష్ యాదవ్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని రికార్డులను పరిశీలించి అనంతరం ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలలోని వంట సామాగ్రిని పరిశీలించి వాటిపై ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా "మాస్టర్ చెఫ్" వేడుకలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ వేడుకలని ఘనంగా జరుపుకున్నామని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. ఈ వేడుకలో పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. రుచికరమైన, ఆరోగ్యకరమైన పదార్ధాలను తయారుచేశారు. పిల్లలు వారు తయారుచేసిన పదార్థాలను ఎలా తయారు చేశారో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణ రెడ్డి, ఏజీఎం శివాజీ, జోనల్ కో– ఆర్డినేటర్స్, వైస్ ప్రిన్సిపల్స్, డీన్, ఏవో, పాఠశాల ఉపాధ్యాయక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రయాగ్ రాజ్ లో అర్వింద్, ధన్ పాల్ ప్లెక్సీలకు జలాభిషేకం





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ స ర్యనారాయణ గుప్త ప్లెక్సీలకు 27వ డివిజన్ బీజేవైఎం నాయకులు సుంకరి రాజశేఖర్ ఆధ్వర్యంలో యువకులు జలాభిషేకం చేశారు. ఇందూరు రైతులకు పసుపు బోర్డు హామీ నిలబెట్టుకున్న ఎంపీ అర్వింద్, నిజామాబాద్ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, పసుపు బోర్డు చైర్మన్ గా నియామకమైన పల్లె గంగారెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి రంజిత్, కార్తీక్, దిలీప్, సుధాకర్ లు పాల్గొన్నారు.



## వారసత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రైస్ మిల్లర్స్ నేత

**ప్రశ్నించినందుకు తనపై దాడికి పాల్పడిన దయానంద్ గుప్తాపై చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో బాధితురాలు తులసి ఆరోపణ**




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** వారసత్వంగా వస్తున్న తమ భూమిని అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా ప్రశ్నించిన తమపై దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచిన రైస్ మిల్లర్స్ నేత దయానంద్ గుప్తా పై చర్య తీసుకోవాలని బాధితురాలు గోపు తులసి ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమకు వంశపారంపర్యమైన అత్తమామల ఆస్తి భూమి సర్వే నెం 3191/అ అందులో 32 గుంటల వ్యవసాయ భూమికి తాము సంపూర్ణ హక్కుదారులం అన్నారు. ఎంతో కాలం నుండి తమ భూమిని తామే సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని కానీ న్యూ హౌసింగ్ బోర్డ్ గౌతమ్ నగర్ కు చెందిన దయానంద్ గుప్తా అనే వ్యక్తి తమ యొక్క వ్యవసాయ భూమిని అక్రమంగా ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జా చేస్తున్న విషయం తెలుసుకొని తాము అక్కడికి వెళ్లి అతన్ని ప్రశ్నించగా,అతని అనుచరులతో తమ పైన దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచారని,వారు చేసిన దాడి వల్ల తనకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు సంబంధిత మూడవటౌన్ పోలీస్ స్టేషన్ కు వెళితే తమ ఫిర్యాదును స్వీకరించకుండా దయానంద్ గుప్తా తన అధికారాన్ని ఉపయోగించారని ఆమె విమర్శించారు. దీంతో త్రీ టౌన్ పోలీసులు తమ ఫిర్యాదును స్వీకరించలేదన్నారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామనడంతో చివరకు ఎస్సై స్పందించి గురువారం తమ ఫిర్యాదును స్వీకరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తమపై దౌర్జన్యంగా దాడి చేసిన దయానంద్ గుప్తా అతని అనుచరుల పై చర్య తీసుకోనీ తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో విజేత మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు **విజయలక్ష్మి, అనిత సుజాత పూజ తదితరులు పాల్గొన్నారు.**

## డిటిసి దుర్గా ప్రమీలను కలిసిన ఆర్టిఏ సభ్యుడు రాజా నరేందర్ గౌడ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నాగారం లో గల ప్రాంతీయ రోడ్డు రవాణా కార్యాలయంలో డిటిసి దుర్గా ప్రమీలను ఆర్టిఏ సభ్యుడు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం డిటిఓ ఉమామహేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రహ్లాద్ లను కూడా మర్యాదపూర్వకంగా కలిసారు. అయన వెంట ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ ను వేయి పడకలకు పెంచి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని వేయి పడకలకు పెంచి కార్మికుల స మస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్ అన్నారు. గురువారం జిజిహెచ్ ఏడవ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) జనరల్ బాడీ సమావేశం పి.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్,జిజిహెచ్ సూపరింటెంట్ శ్రీనివాస్,జిఎంసి వైస్ ప్రిన్సిపల్ జలగం తిరుపతిరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది కలిసి పనిచేసి ఆసుపత్రికి మంచి గుర్తింపు తేవాలని అధికారులు కోరారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజురోజు పెరుగుతున్న ఓపి,ఐపిలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని జిజిహెచ్ ను వెయ్యి పడకలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని,వెయ్యి పడకలకు పెంచే విధంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సూపరింటెంట్ పేద ప్రజల తరఫున ప్రభుత్వానికి విన్నవించాలని యూసుఫ్ కోరారు. వీటితోపాటు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని లేనిచో ఉద్యమాలు నిర్వహించక తప్పదని అన్నారు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన మినిమం వెజ్ బోర్డులో నూతనంగా ఎన్నికైన యూసఫ్ ని కార్మికులు శాలువాలతో సన్మానించడం జరిగింది ఈ సమావేశంను ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య ప్రసంగించారు ఈ సమావేశంలో

# అన్ని రంగాల్లో...

# ప్రభుత్వం విఫలమైంది

### సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలతో కాలం వెళ్లదీస్తున్నారు

### ...బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గురువారం నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయని,కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల తెలంగాణ వందేళ్లు వెనక్కివెళ్లి పరిస్థితి తలెత్తిందని అన్నారు.అబద్దం అద్దం ముందు నలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గుర్తు చేశారు అన్నారు. 130ఏళ్ల చరిత్ర ఉన్నదని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందని ప్రశ్నించారు. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. ఇటీవల గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని చెప్పారు. రైతు భరోసా,రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని,సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారని వివరించారు. ప్రజలు,బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉందని అనుమానం వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లాకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయని చేతగాని ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలను స్కూటీలు ఏమైయ్యాయని అడిగారు అన్నారు.ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు. పసుపు పంట మార్కెట్ కు వస్తున్న నేపథ్యంలో కనీస మద్దతు ధర ప్రకటించడానికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

**- అటకెక్కిన ఆరు గ్యారెంటీలు .... భరోసా లేని రైతు భరోసా**

**- నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మహాత్మా గాంధీ విగ్రహాలకు నివాళులర్పించి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు గణేష్ బిగాల గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. డిక్లరేషన్ల పేరుతో ,హామీల పేరుతో,గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారని, ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని,కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్ధాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి రూ. లక్ష 116 రూపాయలు ఇస్తే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో వాటితో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ఒక్క కళ్యాణ లక్ష్మి కూడా ఇవ్వలేదన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చిన్న భిన్నం అవుతుంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ దండు నీతు కిరణ్,మాజీ నుడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి,నగర అధ్యక్షులు సర్ప రాజు,సత్యప్రకాశ్,దండు శేఖర్,నవీద్ ఇక్బాల్,మాజీ కార్పొరేటర్లు,నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



